MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 26 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# మొదలైన సాగు బడి..!

- ఎరుగుతున్న ఎరువుల ధరలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు
- అవగాహన కల్పించని వ్యవసాయ శాఖ అధికారులు

2లో



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి

రైతులకు ఎరువుల భారం గుదిబండగా మారింది. ఎన్నో ఆశలతో సాగుకు సన్నద్ధమైతే ఎరువుల కొరత, పెరిగిన ధరలు అన్నదాత నడ్డి విరుస్తున్నాయి. ముఖ్యంగా డీఏపీ ధర గణనీయంగా పెరిగింది. ఏకంగా బస్తాకు రూ.300 పెంచుతూన్న ఫర్టిలైజర్ యాజమాన్యం నిర్ణయంతో రైతులకు భారం అధికమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ ఇవ్వాలని భావిస్తున్నాయి పలుగురు రైతులు కోరుతున్నారు. అయితే సరకు మార్కెట్లోకి రాకుండా కంపెనీలు కట్టడి చేస్తున్నాయి దీంతో ఎక్కువగా వాడే మిశ్రమ ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయి. కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని మెలిక పెడుతున్నారు కొందరు ఫర్టిలైజర్ యజమానులు.

## కోదాడలో కిడ్నీ రాకెట్ ముఠా గుట్టు రట్టు

- కిడ్నీ రాకెట్ లో అరుగురి నిందితుల అరెస్ట్
- ఏడు సెల్ ఫోన్‌లు,ఆరు నకిలీ రబ్బర్ స్టాంప్‌లు, ఒక ఇంక్ పాడ్ స్వాధీనం

2లో





## పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుంది

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ నమోదుకు చర్యలు చేపట్టాలి..
- ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలి..

6లో

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి.

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కిచెన్ లో మెనూ ప్రకారం భోజనం శుచికరంగా తయారు చేయాలి
- డ్రగ్స్ (మందులు) కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలి
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

7లో

# కోదాడలో కిడ్నీ రాకెట్ ముఠా గుట్టు రట్టు

**కోదాడ, జూన్ 25(క్రైమ్ మిర్రర్):** కోదాడలో కిడ్నీ రాకెట్ ముఠా అరెస్ట్ కలవరం సృష్టిస్తోంది.కిడ్నీ అవసరం ఉన్న వారి దగ్గర నుండి డబ్బులు దండుకుంటూ కిడ్నీ రాకెట్ నడుపుతున్నారు. అందుకోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నారు.కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయి అని డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణం లోని డి ఎస్ పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలుపుతూ నిందితులు విజయవాడ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన కడుపూరి తాతారావు(40), కొండం రమాదేవి(32),బొందిలి పృద్వీరాజు(39), కొడాలి బాబూరావు(54), కందుకూరి విష్ణు(24),మహమ్మద్ సర్దార్(36) ఇంకా నలుగురు మొత్తం పది మంది నిందితులు ఒక ముఠాగా ఏర్పడి విజయవాడ లో గల కిడ్నీ డయాలసిస్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ కిడ్నీ భాదితులతో పరిచయం పెంచుకొని కిడ్నీ మార్పిడి చికిత్స చేయిస్తామని బాదితుల దగ్గర పెద్ద మొత్తములో డబ్బు తీసుకొని, కిడ్నీ మార్పిడి చికిత్స కు అవసరమైన క్లియరెన్స్ సర్టిఫికెట్ లు ఫోర్జరీ సంతకాలతో తయారు చేసి, బ్లడ్ శాంపిల్స్ మార్చి,డి ఎన్ ఏ కలిసే విధముగా రిపోర్ట్ తెప్పించుకొని, ఆపరేషన్ కు బాదితుణ్ణి, కిడ్నీ డోనార్ ను తయారు చేసి, హాస్పిటల్ లో ఆపరేషన్ ఫీజు కట్టకుండా వెళ్ళిపోయి అట్టి డబ్బులు మొత్తం అందరూ కలిసి పంచుకుంటారు.ఈ విధముగా 2024 డిసెంబర్ నెలలో కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం కి చెందిన సత్తూరి నరేష్ కు విజయవాడ లో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడానికి, అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి, వారి స్టాంపులను గుంటూరు లో తయారు చేయించి, క్లియరెన్స్ సర్టిఫికెట్ లపై వేసి, 22 లక్షల రూపాయలు తీసుకొని, హాస్పిటల్ లో ఆపరేషన్ చేసే సమయములో డాక్టర్‌కు డబ్బులు ఇవ్వకుండా పారిపోయినారు. ఇప్పటి వరకు మొత్తం 10 మందికి కిడ్నీ మార్పిడి చికిత్స చట్ట విరుద్దముగా చేసినారు.ఇట్టి కేసులో బుధవారం ఉదయం 8 గంటల సమయములో ఆరుగురి నిందితులను పట్టుబడి చేయడమైనది.ఇంకా నలుగురు పరారీలో ఉన్నారు.ఇట్టి కేసును సీసీయస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ కె. శివ శంకర్ ఆధ్వర్యములో ఎస్ ఐ బి. సుధీర్ కుమార్ మరియు సిబ్బంది ఇట్టి కేసులో కీలకంగా వ్యవహరించారు.వారిని కోదాడ డిఎస్‌పి యం. శ్రీధర్ రెడ్డి అభినందించడం జరిగినది.

## ప్రాణం తీసిన పెద్ద కూతురు..

## కర్తవ్యం నెరవేర్చిన చిన్నబికూతురు.





**మహబూబాబాద్, జూన్ 25(క్రైమ్ మిర్రర్):** తన ప్రేమకు అడ్డు తగులుతోందని పెద్ద కూతురు తల్లి ప్రాణం తీస్తే, తల్లి చితికి చిన్న కూతురు తలకొరివి పెట్టి కర్తవ్యాన్ని నెరవేర్చింది. రెండు రోజుల క్రితం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్లలో చాకలి ఐలమ్మ మునిమనవరాలు, తెలంగాణ సాంస్కృతిక బృందం సభ్యురాలు సట్ల అంజలి(39)ని ఆమె పెద్దకూతురు తన ప్రియుడితో కలిసి అతి కిరాతకంగా చంపింది. ఆమె మృతదేహానికి అంత్యక్రియలు ఆమె పుట్టినిల్లు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కేంద్రంలో బుధవారం జరిగాయి. నెల రోజుల క్రితం వరకు మహబూబాబాద్ జిల్లాలోనే పనిచేసిన అంజలి.. రెండు నెలల క్రితమే మేడ్చల్‌కి బదిలీపై వెల్లింది. అక్కడ తన కూతురు చేతిలోనే హత్యకు గురైంది. చిన్న కూతురు మనస్విని తల్లి చితికి నిప్పు పెట్టి తన కర్తవ్యాన్ని నెరవేర్చింది. ఈ ఘటన చూసి ప్రతి ఒక్కరు పెద్ద బిడ్డ ప్రాణం తీస్తే.. చిన్న బిడ్డ కర్తవ్యం నెరవేర్చిందని కన్నీరు మున్నీరయ్యారు.

## జై గణేష్ భక్తి సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గొర్రె గోపి



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన గోపి గొర్రె ను జై గణేష్ భక్తి సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీ అండ్ ఖమ్మం ఇంచార్జ్ మైలవరపు మణికంఠ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ దయానంద గుప్తా వైస్ చైర్మన్ నవీన్ ముదిరాజ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు.జై గణేష్ భక్తి సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గోపి. గొర్రె నియమించినందుకు జై జిబిఎస్టి వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ కు జాతీయ ప్రధాన కార్యదర్శి సి జగదీష్ కు రాష్ట్ర వైస్ చైర్మన్ తల్లారి నవీన్ ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి దేవి మహేష్ చారి కు లయన్ విజయ రంగారావు కు తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎల్ రవికాంత్ కు రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రావణ్ కుమార్ కు వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ లకు రాష్ట్ర టీంకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గోపి గొర్రె మాట్లాడుతూ తెలంగాణ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించండి పర్యావరణ కాపాడాలని కోరారు.




## వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.

**కూకట్ పల్లి, జూన్ 25 (క్రైమ్ మిర్రర్) :** భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రజాస్వామ్యవాదుల గృహ నిర్బంధం చేస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి అన్నారు. ఇలాంటి అరాచకాలు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నో చేశారు. వారు చేసిన ఆరాచకానికి నిరసిస్తూ వివేకానంద నగర్ డివిజన్ లో వంశి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు, నాయకురాలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 50 ఏళ్ళ క్రితం కాంగ్రెస్ రచించిన దమనకాండను నిరసిస్తూ, రాజ్యాంగ హనన దినం' నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, వేణు, భాస్కర్ రెడ్డి, గోపాల్ రావు, సుదర్శన్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షార్ట్ సర్క్యూట్ తో రెండు పూరిల్లు దగ్ధం

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కుర్తి గ్రామంలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గ్రామానికి చెందిన మేతరి సాయిలు,మేతరి సాయిరాం కు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.వంట సామాగ్రి,ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో రూ.8 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.





## మొదలైన...సాగు 'బడి'..!!

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టంగా వ్యవసాయం చేసే రైతులకు నేడు వ్యవ'సాయం' భారంగా మారుతోంది. ప్రాంతానికి సంబంధం లేకుండా ఎక్కడ చూసినా సేంద్రియం కనుమరుగై రసాయన ఎరువుల వాడకం ఇష్టారీతిన పెరిగిపోయింది. ఇదే అదనుగా ఫెర్టిలైజర్ షాపు నిర్వాహకులు తరచుగా ఎరువుల ధరలను పెంచడంతో అన్నదాత కుదేలవుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో అవగాహన లోపం, అధిక దిగుబడులు సాధించాలన్న తపనతో ఒకరికి మించి మరొకరు పోటాపోటీగా ఎరువులు చల్లుతున్నారు. దీంతో దిగుబడులు నాణ్యతగా లేకపోగా అదనపు ఖరులను భరించాల్సి వస్తోంది.


### ధరల నియంత్రణ చర్యలు తీసుకోవాలి



రసాయన ఎరువుల వినియోగం భారీగా పెరుగుతుండటంతో వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం పెరుగుతోంది. వివిధ కంపెనీలు రసాయన ఎరువుల ధరలు ఇష్టానుసారంగా పెంచుతున్నాయి. 10-26-26, 12-32-16 రసాయన ఎరువుల 50కిలోల బస్తా ధర రూ.1,720 ఉందంటే ధరలు ఏ స్థాయిలో పెరుగుతున్నాయో తెలుస్తోంది, వెంటనే ప్రభుత్వం స్పందించి ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

**యువ రైతు బాసాని సంతోష్**

# బీసీలు ఎందుకు రాజ్యాధికారంలోకి రాలేకపోతున్నారు...?



దేశంలో అత్యధిక శాతం జనాభా కలిగిన బీసీలు (వెనుకబడిన తరగతులు) ఈ దేశంలో కేవలం పాలితులుగా మిగిలిపోవడానికి, రాజ్యాధికారానికి చేరుకోకపోవడానికి ప్రధాన లోపాలు సామాజిక అణచివేత, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనుకబడి ఉండడం, ఈ వర్గాల్లో ఐక్యత లేమి, రాజకీయ అవగాహన లోపం, అధికారంలో సరైన ప్రాతినిధ్యం కోసం పోరాడడంలో వెనుకబాటు తదితర అంశాలు కనిపిస్తున్నాయి. అందుకే మెజార్టీ భాగం ఉన్నా మైనార్టీ ప్రజల కంటే హీనంగా శతాబ్దాల తరబడి అగ్రవర్ణ పాలకుల మోచేతి నీళ్ల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది. అప్పుడపుడు బీసీల హక్కుల కోసం చప్పుడు చేయడం ఏదో ఒక చిన్న బిస్కెట్ (పదవి) ఇవ్వగానే స్వార్థ ప్రయోజనాల కోసం బీసీలను విస్మరించడం పరిపాటిగా మారింది. అందుకే బీసీలు కూడా ఎవరిని నమ్మాలో ఎవరి వెనుకల సమీకరించబడాలో తేల్చుకోలేక సతికిలపడి సైలెంట్ మోడ్ లోకి వెళ్ళడం ద్వారా వారిని రాజ్యాధికారం వైపు నడిపించగల సత్తా గలిగిన కాన్సీరాం లాంటి సరైన నాయకుడు ఇప్పటి వరకు రాలేదని చెప్పాలి.ఒకరో ఇద్దరో బీసీ ప్రజల హక్కుల కోసం గొంతెత్తినా అది పూర్తిస్థాయి కార్యాచరణ తీసుకొని ముందుకు పోకుండా హక్కులను అడిగే వరకే పరిమితమయ్యాయి.ఈ నేపథ్యంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికార సాధనకు అడ్డంకిగా మారిని పరిస్థితులను ఒకసారి పరిశీలిద్దాం. బీసీ సామాజిక వర్గాల్లో ఐక్యత లేమి బీసీ సామాజిక వర్గంలో అనేక కులాలు,ఉపకులాలు ఉండడంతో పేరుకు మాత్రమే బీసీలు కానీ, ఒకరితో ఒకరికి పొసకదు, ఒక కులానికి మరొక కులానికి ఎలాంటి బంధుత్వం ఉండదు. అందులో కూడా ఒకరు ఎక్కువ మరొకరు తక్కువనే నిచ్చెనమెట్ల వ్యవస్త బలంగా నాటుకుపోయింది.దీనితో బీసీలమని చెప్పుకుంటూనే ఎవరి కుల ప్రయోజనాల కోసం వారు పాకులాడుతూ ఉండడంతో ఈ సామాజిక వర్గాల మధ్య ఐక్యత లోపించి,ఈ విభేదాలు రాజకీయంగా ఒక బలమైన శక్తిగా ఏర్పడకుండా నిరోధిస్తూ ఉండడం బీసీ రాజ్యాధికార సాధనకు ప్రధాన అడ్డంకి మారింది.

**విద్య,ఉద్యోగ,ఆర్థిక రంగాల్లో వెనుకబాటుతనం**

బీసీలలో చాలా మంది విద్య, ఉద్యోగ,ఆర్థిక రంగాలలో వెనుకబడి ఉన్నారు.ఇది రాజకీయ శక్తిని సమీకరించడంలో అడ్డంకిగా మారుతుంది.ఈ సామాజిక వర్గాల నుండి ఎవరైనా వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించినా వారు తమ సామాజిక ప్రయోజనాల కంటే వారి స్వప్రయోజనాలకేదప్రాధాన్యత ఇస్తారు.దీనితో ఈ సామాజిక వర్గాల నుండి విద్యా,ఉద్యోగ,ఆర్థిక రంగంలో ప్రగతి లేకుండా పోయింది.కంటికి కనిపించని సామాజిక అణచివేత దశాబ్దాలుగా బీసీలు సామాజిక,రాజకీయ రంగాలలో అగ్రవర్ణాల ఆధిపత్యం కింద కంటికి కనిపించని అణచివేతకు గురవుతున్నా మేలుకొలుపు ఉండదు.ఇదే ముఖ్యంగా బీసీల రాజకీయ ప్రగతిని అడ్డుకుంటోంది.ప్రధాన రాజకీయ పార్టీల వైఖరిని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఎవ్వరికైనా అర్థమవుతుంది. అన్ని అగ్రవర్ణ రాజకీయ పార్టీలు బీసీలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పినప్పటికీ, ఆచరణలో వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగిస్తున్నాయి. నాయకత్వ అవకాశాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి.దీని కోసం అడిగే సాహసం ఆయా పార్టీలో బీసీల పేరుతో పదవులు పొందే నాయకులు ఎప్పటికీ చేయరు.కానీ, సమయం,సందర్భం వచ్చినప్పుడు,తమ పదవికి గండం ఏర్పడినపుడు బీసీ కార్డు వాడుకొని అందులో నుండి బయటపడ్డాక మళ్ళీ ఎప్పటి పాటే పాడుతూ ఉంటారు.ఇది కూడా బీసీ వర్గాల రాజ్యాధికార సాధనకు ఆటంకంగా మారుతుంది.

**రాజకీయ ప్రాతినిధ్యం తక్కువ**

బీసీల జనాభా 50%కి పైగా ఉన్నప్పటికీ,చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం 20% కంటే తక్కువగా ఉంది.ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు తగిన అవకాశాలు ఇవ్వడంలో అన్ని పార్టీలు విఫలమవుతున్నాయి.అయినా మనం దానిని ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకుని బీసీల హక్కుల కోసం సమర్థవంతమైన, సంఘటిత ఉద్యమాలు చేయలేకపోవడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై, అగ్రవర్ణ రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురాలేకపోతున్నాం. పరిష్కార మార్గాలు బీసీలు రాజ్యాది ,కారానికి చేరుకోకపోవడానికి కారణమైన వివిధ అంశాలను లోతుగా అర్థం చేసుకొని,వాటిని అధిగమించి,బీసీ సామాజిక వర్గాల్లోని కుల అంతరాలను తొలగించుకొని,అందరూ సంఘటితమై,ఐక్యతతో రాజకీయ ఉద్యమాలు చేపట్టాలి.విద్య,ఆర్థిక సాధికారత,రాజకీయ చైతన్యంపై దృష్టి పెట్టడం ద్వారా రాజ్యాధికారాన్ని సాధించే అవకాశం ఉంది. ఈ దిశగా బీసీలు ప్రయాణం చేయనంత కాలం హక్కుల కోసం నిందించే గొంతుగానే ఉండిపోతాం తప్ప శాసించే స్థితికి రావడం సాధ్యం కాదు.

**-పెండెం ధనుంజయ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్.**

# యర్రవరం గ్రామంలో నూతన MRPS గ్రామ కమిటీ ఎన్నిక

**MRPS వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు**

**కోదాడ జూన్ 25 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ మండల పరిధి ఎర్రవరం గ్రామంలో ముఖ్యఅతిథిగా, సభాధ్యక్షత. పిడమర్తి, వెంకట్రావు %వీ=ూా%, కోదాడ మండల అధ్యక్షులు గ్రామ కమిటీ వేసి మరియు మాట్లాడుతూ, జులై 7న జరిగే 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున మాదిగ వాడలలో పండగ వాతావరణం లో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్, నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు:- మేరుగ శ్రీనివాస్. ఉపాధ్యక్షుడు:- 1)కస్తాలరాము. 2) మేరిగా పున్నారావు. ప్రధాన కార్యదర్శి, కస్తల సందీప్. సహాయ కార్యదర్శి, స్వరూప్. కోశాధికారి, 1)మేరిగ,రమేష్. 2) మేరుగా నరేందర్. గ్రామ అధికార ప్రతినిధి:- చడపంగు వెంకటేశ్వర్లు. గౌరవ సలహాదారుడు. చడపంగు కొండలు. సురేష్. మరియు గణపవరం MRPS అధ్యక్షులు. బండి రవి. కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# దూడను కాపాడబోయి రైతు మృతి



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** బావిలో పడిన దూడను కాపాడబోయి రైతు మృతి చెందిన విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు బావిలో పడిన దూడను పైకి తీసే క్రమంలో అదుపుతప్పి రైతు తునం నర్సయ్య (70) బావిలో పడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు నర్సయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జర్నలిస్టుల పై దాడులు సహించం




**క్రైమ్ మిర్రర్, మంగపేట:** జర్నలిస్టుల పై దాడులు చేస్తే సహించేది లేదని మంగపేట వర్కింగ్ జర్నలిస్టులు హెచ్చరించారు. తాడ్వాయి మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరి శ్రీకాంత్ రెడ్డి పై కొందరు దుండగులు చేసిన దాడిని మంగపేట వర్కింగ్ జర్నలిస్టుల తరుపున ఖండిస్తున్నామని అన్నారు.అన్యాయాలను ప్రశ్నిస్తూ ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సుకోసం ఆలోచించే జర్నలిస్టుల పైన ఎంతటి వారైనా దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని పోలీస్ అధికారుల సైతం ఈ కేసును క్షుణ్ణంగా పరిశీలించి దాడికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా విలేకరుపై జరిగిన దాడిని సమాజం పై జరిగిన దాడిగా భావించాలన్నారు. మంత్రి సీతక్క సైతం ఈ సంఘటనపై స్పందించి విలేకర్ పక్షాన నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు కటుకూరి సాంబశివరావు,ప్రధాన కార్య దర్శి పొలసాని శ్రీనివాసరెడ్డి, జానపట్ల జయరాజ్, చెట్టుపల్లి స్నేహ కుమార్,గడ్డం ప్రశాంత్,ఉగమల్ల గణేష్, ఈసంపల్లి సురేందర్,బోడ ప్రవీణ్, పోలూరి సంతోష్, అజారుద్దీన్, మైప శంకర్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కులు అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిధిలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి అప్లై చేసుకోగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పున్నం లింగయ్య 20 వేల రూపాయలు,బొమ్మగోని వెంకన్న 14 వేల రూపాయలు, మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులు బాధితులకు బుదవారం మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అందజేశారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఏకు కృతజ్ఞతలు తెలిపారు..





## సిపిఐ పార్టీ మండల మహాసభకు టిఆర్ఎస్ జిల్లా నాయకులు, శివరాత్రి కవితవిద్యాసాగర్ రూ.10 వేల విరాళం

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈనెల 27న నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ 15 మండల సభకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ రూ.10 వేల రూపాయల విరాళాన్ని సిపిఐ పార్టీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, నాయకులు కురుమిద్దె శ్రీనివాస్, పల్లె మల్లారెడ్డి, రాసాల వెంకటేష్, బొడ్డుపల్లి గాలయ్య, జక్కడి యాది రెడ్డి, శ్రీరామ్, వీరమల్ల యాదయ్య, మన్నే శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## జూన్ 27న జియంపిఎస్ గుండాల మండల సదస్సు జయప్రదం చేయాలి



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జియంపిఎస్ గుండాల మండల సదస్సు జూన్ 27న ఉదయం 11గంటలకు గుండాల వాసవి గార్డెన్లో జరుగుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు తెలిపారు. బుధవారం గుండాల మండల పరిషత్ కార్యాలయం ముందు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులలో ఈ సదస్సుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. కావున మండల పరిధిలోని ఆయా గ్రామాల పెద్దలు, సొసైటీల అధ్యక్ష, కార్యదర్శులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, మేధావులు,యువకులు, సంఘం శ్రేయోభిలాషులు తప్పకుండా అధిక సంఖ్యలో సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి కేమిడి అనిత రవికుమార్, మటగజ్జం లింగమల్లు, పరమేష్, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడి దుకాణాల ద్వారా స్థానికులు ఉపాధి కోల్పోతున్నారు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మార్వాడీల దుకాణాలకు అనుమతులు ఇవ్వొద్దని వర్తక సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. మార్వాడి దుకాణాల ద్వారా స్థానికులు ఉపాధి కోల్పోయి కూలీలుగా మారే అవకాశం ఉందని,స్థానిక వర్తక వ్యాపారులను ప్రోత్సహించాలని మార్వాడి వ్యాపారస్తులు దుకాణాల సముదాయాన్ని ప్రారంభిచుకోవడం విరమించుకోవాలని ప్రజలు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు మురారిశెట్టి వెంకటయ్య, కార్యదర్శి వంగరి రఘు,కార్యవర్గ సభ్యులు మొగుదాల సత్తయ్య, పాలకూర్ల యాదగిరి,చిలువేరు నరసింహ, బొమ్మగోని రమేష్, తెలంగాణ బిక్షం, చిలువేరు అంజయ్య, డాక్టర్ వెంకటేష్, చిలువేరు శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుతో స్థానిక ఎన్నికలపై స్పష్టత ముందుగా చెప్పిన జ్యోతిష పరిశోధకులు కూరెళ్ళ నరసింహాచారి

**రామన్నపేట, జూన్ 25(క్రైమ్ మిర్రర్):** ఏడాది కాలముగా స్థానిక ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణంలో చంద్ర నక్షత్రాలైన శ్రవణ రోహిణి కుజ నక్షత్రాలైన ధనిష్ట మృగశిర నక్షత్రాలలో చంద్రుడు సంచరిస్తున్న రోజులలో స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయంపై స్పష్టత వస్తుందని జూన్ ఆరవ తేదీన తన స్టేటస్ లో విడియో ద్వారా జ్యోతిష పరిశోధకులు కూరెళ్ళ నరసింహాచారి ముందుగా తెలియజేశారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు తీర్పు ద్వారా స్పష్టత వచ్చింది. ఆయన చెప్పినట్టుగానే హైకోర్టు తీర్పు వెలువడైన సమయంలో కుజ నక్షత్రమైన మృగశిర నక్షత్రములో చంద్రుడు సంచరిస్తున్నాడు. నక్షత్ర నాడీ సిద్ధాంతం మినా2 పద్దతి ద్వారా జ్యోతిష్య అధ్యయనం చేస్తున్న కూరెళ్ళ నరసింహాచారి తన గురువు ప్రొఫెసర్ డా.ఎన్ వి ఆర్ ఏ రాజా ప్రతిపాదించిన అద్భుత ప్రశ్న లగ్నం"డా.రాజా నక్షత్ర ప్రశ్నా లగ్నం" ద్వారా గతంలో మునుగోడు ఉపఎన్నిక షెడ్యూల్, తెలంగాణ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్, తెలంగాణ సార్వత్రిక ఎన్నికలలో 40 నియోజకవర్గాలలో అభ్యర్థుల గెలుపు ఓటములు ఫిబ్రవరిలో జరిగిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం వంటివి 2019 -20 సంవత్సరములలో జరిగిన స్థానిక ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు ఓటములు ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో భారత్ గెలుపు ముందుగా తెలియజేసి రుజువు చేశారు. తనను సంప్రదించిన వారికి జ్యోతిష్య పరిశోధన ద్వారా ఫలితాలను తెలియజేసి తమ ప్రాంతంలో జ్యోతిష నిపుణులు, పరిశోధకులుగా అందరి చేత మన్ననలు



అందుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ల నరసింహాచారి చౌటుప్పల్ పట్టణంలో ని ఉంటున్నారు. జరగబోయే స్థానిక ఎన్నికలలో తనను సంప్రదించి విజయవకాశాలను తెలియజేయడమే కాకుండా ముఖాముఖి పోటీలోఉన్న అభ్యర్థులకు "సక్సెస్ టైం" ద్వారా విజయము పొందవచ్చని ఆయన తెలియజేశారు. నక్షత్ర నాడీ సిద్ధాంతం మీనా2 జ్యోతిష్య పద్ధతిలో విస్తృతమైన పరిశోధనలు కొనసాగిస్తున్న కూరెళ్ళ నరసింహాచారి ప్రొఫెసర్ ఎన్ వి ఆర్ ఏ రాజా ఆధ్వర్యంలో నడుస్తున్న జేకేఆర్ ఆస్ట్రో రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా జ్యోతిష్య శిరోమణి విశారద ప్రవీణ వంటి అవార్డు సర్టిఫికెట్లు అందుకున్నారు. జేకేఆర్ ఆస్ట్రో రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఉచితముగా బోధిస్తున్న నక్షత్ర నాడి సిద్ధాంతం మినా2 పద్దతి అధ్యయనం తనను ఒక జ్యోతిష్య పరిశోధకునిగా నిలబెట్టింది అని ఆయన చేశారు.

# అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు

- మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినీ, విద్యార్థులకు తగు సూచనలు.
- ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పనిచేయాలి -ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలలో భాగంగా, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో, నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో, మాదక ద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో, మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, యువత తమ శక్తి యుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంతోషం కొరకు సేవించడం అలవాటుపడి, డ్రగ్స్ కి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలు పంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని తెలిపారు. నిషేధిత డ్రగ్స్ వాడకం వలన అనేక నేరాలకు పాల్పడుతూ, కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల



వాడకం అనేది, సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసి తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు కానీ, ఏ ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్డిపిఎస్ చట్టం 1985 తో పాటు, ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం తెలపాలని ఆయన కోరారు. అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకపై, జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్సై సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజులలో రాయితీ కల్పించాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలో ని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వసూలు చేసే ఫీజులలో ప్రత్యేక రాయితీ కల్పించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో బుధవారం ఎమ్ఆర్సి కార్యాలయంలో ఎంఈఓ సైదా నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజుల రాయితీ అంశంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే పాఠశాలలలో పుస్తకాలు, స్టేషనరీ మరియు ఇతర ఫీజులలో రాయితీ ఇచ్చేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న మండల అధ్యక్షుడు మేండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏళ్ల వెంకన్న, సభ్యులు జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాస్ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** రాజీవ్ యువ వికాస్ పథకాని వెంటనే ప్రారంభించి అర్హులకు ఇవ్వాలని కోరుతూ డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో చిట్యాల తహసీల్దార్ క్రిష్ణ నాయక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకు వస్తున్నాము అన్ని ప్రకటించారు జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించిది కాని ఇంతవరకు మళ్ళీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదు. ప్రభుత్వం వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకానికి అధిక నిధులు కేటాయించి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంది నరేష్, వడ్డగాని మహేష్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటేష్, నాయకులు మెట్టు నరేష్, జక్కల సతీష్, దండు మహేష్ పాల్గొన్నారు.




## ఘనంగా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జూన్ 25 (క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్ట, పాపిరెడ్డి నగర్ లోని తన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గాల వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, కార్మిక నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు. రవి సింగ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు బొకేలతో శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు, జిల్లా గోపాల్, మల్లేష్, పాండు గౌడ్, తుకారాం, ఇనుగంటి రాజు, శ్రీనివాస్, అరుణ్, ఎజాజ్, నరేష్, మీడియా మిత్రులతో పాటు అనిల్, సుదర్శన్, జగన్, మనోజ్ శ్రీనివాస్ చారి, అభిమానులు, పలువురు రాజకీయ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు రవి కి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ కార్మికల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తను అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పీఎఫ్ , ఈఎస్ఐ పని ప్రదేశాల్లో కార్మికులు రావలసిన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తూనే



ఉంటానని చెప్పారు. ఏ ఒక కార్మికునికి అన్యాయం జరిగిన తమ దృష్టికి తీసుకొస్తే, వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల పరిరక్షణ ధ్యేయంగా గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్మికుల కుటుంబాల వెన్నంటే తాము ఉంటామని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా వివిధ ప్రాంతాలలోని అనాద, వృద్ధాశ్రమాలలో అన్నదానం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేసిన నాయకులకు, కార్మికులకు నేతలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రెండు పంటల రైతు బంధు ఎగ్గొట్టినందుకు రైతు సంబరాల..?

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** గొల్లపల్లి మండల కేంద్రము లో నిర్వహించిన రైతు సంబరాలు చూస్తే విడ్డూరంగా ఉంది అని %దీ=ూం% మండల అధ్యక్షుడు ఆవారి చందు విమర్శించారు.ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు ఒక్క దఫా కూడా రైతు భరోసా సరిగా ఇవ్వకుండా, కనీసం గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు బంధు కూడా పూర్తి చేయకుండా రైతు సంబరాలు అంటూ చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగు భూమి కె రైతు బంధు ఇస్తాం అని చెప్పి బీరాలు పలికి,15 నెలల తరువాత స్థానిక ఎన్నికలు దృష్టి లో పెట్టుకొని అందరికీ రైతు బంధు వేయడం వీరికి రైతుల పట్ల కనీస చిత్తశుద్ధి లేకుండా కేవలం ఎన్నికల కొరకే రైతు బంధు అనే



విధంగా రైతు బంధు పథకాన్ని చేశారు అని ఆరోపించారు.మీరు చెప్పినట్టు రైతు భరోసా 7500 , కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకు ఇచ్చిన తరువాత రైతు సంబరాలు చేసుకోవాలి అని హితవు పలికారు . గతం లో ఉన్న పచ్చి రొట్ట విత్తనాల ధరకి 3 రెట్లు రేటు పెంచినందుకు సంబరాల అని ఎద్దేవా చేశారు.ఈ రైతు బంధు కేవలం ఎన్నికల బంధు అని ప్రతి రైతు కి అర్థం అయిందని రాబోవు స్థానిక ఎన్నికల్లో మీకు రైతులు బుద్ధి చెప్తారని అన్నారు.




## వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలంటూ వినతి పత్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిసర లోని కాలనీ వాసులకు గాయత్రీ నగర్ చౌరస్తా దగ్గర ట్రాఫిక్ విపరీతంగా పెరగడం వలన పిల్లలు, మహిళలు, పాదాచారులకు రోడ్డు దాటడం చాలా ఇబ్బందితో పాటు తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలంటూ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు ని కలిసి రోడ్డుపై రంబుల్ స్టిక్స్ వేసి, సిగ్నల్ ఏర్పాటు చేసి పాదచారులకు ఇబ్బంది లేకుండా చూడడంతోపాటు ప్రమాదాల నివారణకు ఎస్కలేటర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వేయాలని ఫెడరేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, జెనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఫెడరేషన్ ట్రెజరర్ ప్రేమ్ చంద్రారెడ్డి, కిరణ్ లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందుకు ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు సానుకూలంగా స్పందించి రంబుల్ స్టిక్స్ వెంటనే ఏర్పాటు చేస్తానని, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రపోజల్ పెట్టి మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వంటేరు నరసింహారెడ్డి తెలపడం జరిగింది.

## లిటిల్ ఫ్లావర్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సీజ్ చేసిన అధికారులు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీలోని లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ సి బిఎస్ఈ స్కూల్ గత సంవత్సరం నుండి విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న సందర్భంగా బుధవారం పాఠశాలను సందర్శించి, రికార్డులను పరిశీలించిన అధికారులు ప్రభుత్వ అనుమతులు లేవని గుర్తించి పాఠశాలను మూసివే%న%శారు. ఈ సందర్భంగా సీఎంవో కె. రవీందర్, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు మీ పిల్లలను ఇలాంటి పాఠశాలలో చదివించడం వలన భవిష్యత్తులో మీ పిల్లలకు స్టడీ కండక్టర్ సర్టిఫికెట్ గాని, టీసీలు గానీ పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొనడం జరిగింది. ఈ పాఠశాలలో అడ్మిషన్స్ పొందవద్దని తెలియజేస్తున్నమన్నారు. బుధవారం వీరు లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సందర్శించి మూసివేయనైనది. మళ్లీ ప్రభుత్వ అనుమతి లేకుండా లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ ని నడిపినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుంది

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25 :** పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవుత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి టీజీ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావే శాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు అని అన్నారు. వారికి అన్ని రకాల అర్హతలు ఉంటే త్వరితగతిన స్థాపనకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా టీజీ ఐపాస్, టీప్రైడ్, పీఎం ఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డిఆర్డిఏ ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీజీ ఐపాస్ కింద పరిశ్రమలకు కావలసిన వివిధ రకాల అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి సురక్ష బీమా వయోజన మరియు జీవనజ్యోతి బీమా యోజన పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకల తయారీ తో షెడ్యూల్ నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ మరియు మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వారికి ఏ రంగంలో శిక్షణ అవసరమో తెలుసుకొని ఆ రంగంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో బయోచార్, ఏబీసిడి డ్రైవ్ లు పై అవగాహన కల్పించాలన్నారు. ఐ టి ఐ లు, పాలిటెక్నిక్ కళాశాలలు మరియు నవ లిమిటెడ్ వారు సమన్వయంతో ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకలతో వర్క్ షెడ్లు నిర్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ వారు జిల్లాలోని ఐటిఐ విద్యను చదువుతున్న విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. స్కిల్ సెంటర్ ల ద్వారా జిల్లా వ్యాప్తంగా యువతకు వ్యవసాయ రంగ పరిశ్రమల పై శిక్షణా తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డి.ఈ.ఈ.టి ) ఈ యాప్ లో నమోదు అవ్వడం ద్వారా విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలను అర్హత ప్రకారం ప్రైవేటు రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకువారధిగా పనిచేస్తుందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ ఉపాధి కోర్సులను చదివిన విద్యార్థులు డిఈఈటిలో నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. విద్యార్థులందరూ దీనిలో నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ మైనింగ్ ఏడి దినేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం

## తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ. దుర్గారాణి



**కూకట్ పల్లి, జూన్ 25 (క్రైమ్ మిర్రర్) :** ఈ నెల 28న ప్రారంభించబోతున్న కొండాపూర్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు దివంగత కార్మిక నేత, మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ సీఎల్పీ నేత పబ్బతిరెడ్డి జనార్ధనరెడ్డి పేరు పెట్టడం పట్ల తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ. దుర్గారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గరిబోళ్ల బిడ్డ, పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి, ఆయన 1995 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా కేవలం 26 మంది ఎమ్మెల్యేల సహకారంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రజా సమస్యలపై అలుపెరుగ నిపోరాటం చేసి ఏలూరు స్కాం, ఇమాక్స్ థియేటర్ ల్యాండ్, తెలంగాణ ప్రాంత సమస్యలపై పెద్దమనుషుల ఒప్పందం, ముల్కి నిబంధనలు, 610.జి.ఓ., పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరిటీ, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ జంట నాగరాలకు కృష్ణా నీళ్లు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ అవశ్యకతను గుర్తించి ఢిల్లీకి వెళ్లి మెట్రో పితామహుడు శ్రీధరన్ కలిసి మెట్రో కావాలని పోరాటం, అనేక మంది పేద ప్రజలకు హైదరాబాద్ నగరం లో పట్టాలు ఇప్పించడం ఇలా అనేక సమస్యలపై స్వపక్షం పైన, విపక్షమైన ప్రజాల పక్షాన పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ గచ్చిబౌలి కు ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం వల్ల వారికి నిజమైన నివాళి అన్నారు. . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి నుంచి కూడా పీజేఆర్ పోరాట పటిమను, ప్రజలతో ఆయన మెలిగిన తీరును సందర్భం వచ్చినప్పుడల్ల ప్రశంసిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అంటే పీజేఆర్, పీజేఆర్ అంటే హైదరాబాద్ అనే స్థాయికి వారు వెళ్లారని, పేద ప్రజల గుండెల్లో వారు చిరస్థాయి గా నిలిచిపోయారు. తెలంగాణా వచ్చిన తరువాత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఆయనను పట్టించు కోలేదని, కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పీజేఆర్ చేసిన పోరాటాలకు గుర్తుగా అయన పేరు చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

## ఖాజా నగర్‌లో సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 25 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ, రోడ్లు సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. కాలనీలో పుడుకుపోయిన డ్రైనేజీ లైన్ ను జిహెచ్ఎంసి ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీ లోని డ్రైనేజీ లైన్స్ కు సంబంధించి అవసమైన బడ్జెట్ ను ఎస్టీమషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల పెండింగ్



ఉన్న సీసీ రోడ్లను కూడా నిర్మిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, కైసర్, నవాజ్ ఖాన్, రజఖ్, ఇమామ్, సలీమ్, మహమూద్, ఖాసిమ్, మహమ్మద్ అలీ, గాఫర్, సమ్మద్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ శ్రీనివస్, సూపర్వైజర్ శివ మహిళలు పాల్గొన్నారు.



## శ్యాం ప్రసాద్ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నేతలు


**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బూతు అధ్యక్షులు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. 156,157 బూతుల అధ్యక్షులు సత్యనారాయణ రావు, సునంద, శక్తి కేంద్ర ఇన్చార్జ్ స్థానిక మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని న్యూ గాయత్రి నగర్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, స్థానిక మీర్పేట్ 2 మున్సిపల్ అధ్యక్షులు తులసి ముఖేష్, సుల ప్రభాకర్, సోమేశ్వర్, గాజుల మధు, సత్తయ్య, సుధాకర్, కాశీరాం, శ్రీనివాస్, మహాజన్, వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, హైందవి, అనిల్, ఎమినేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సిఐటీయు నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జట్ట నగేష్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం నాడు జరిగిన మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటీయు) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ వర్కర్ల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు . మున్సిపల్ కార్మికుల వేతనాలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచి, కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ( సిఐటీయు)యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోగా, అధ్యక్షులుగా ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రుద్రవరం నరసింహ, ఉపాధ్యక్షులుగా పులిగిల్ల పద్మ జడల నరసింహ, సహాయ కార్యదర్శిగా జిట్ట నరేష్, ఏర్పుల సైదులు కోశాధికారిగా రుద్రవరం మల్లేష్ ,సాంస్కృతిక కార్యదర్శిగా పాల దుర్గమ్మ, కార్యవర్గ సభ్యులుగా రాచమల్ల వెంకన్న ,పాల లక్ష్మయ్య, చిత్రగంటి ప్రవీణ్, జనపాల జ్యోతి, పోకల ముత్తయ్య, బొడ్డు పాండు, గుండె దుర్గేష్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాకి అందాలు, శోభ,వరమ్మ,యమున, రామక్రిష్ణ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐబిఎస్ఎస్ మిర్యాలగూడ అధ్యక్షుడిగా నాగు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



**మిర్యాలగూడ, జూన్ 25 (క్రైమ్ మిర్రర్):** ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం (ఏఐబిఎస్ఎస్) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం గణేష్‌పాడ్ గ్రామానికి చెందిన కొర్ర నాగు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సభవత్ రాములు నాయక్ అతనికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ, "మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు 40 వేల గిరిజన జనాభా ఉంది. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను. గిరిజనుల హక్కుల సాధన కోసం ఐక్యత అవసరం. వారి పై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాలి," అని హితవు పలికారు. ఈ నెల 27న నాగు నాయక్ అధ్యక్షతన శాసన మండలి సభ్యులు కేతవత్ శంకర్ నాయక్ సన్మాన సభను ఘనంగా నిర్వహించేందుకు బంజారా సంఘం నాయకులు సిద్ధు నాయక్, దీరావత్ రవితేజ నాయక్‌లు పిలుపునిచ్చారు. నాగు నాయక్ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికవడాన్ని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, గోపి నాయక్, మక్ల నాయక్, నెహ్రూ నాయక్, సైదా నాయక్, జామ్లు నాయక్‌లు అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని సంఘం సభ్యులు తెలిపారు. బుధవారం అమావాస్య కావడంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచికంటి భాస్కర్ గుప్తా పాల్గొని ప్రారంభించారు. అనంతరం భాస్కర్ గుప్తా మాట్లాడుతూ... అన్ని దానాలకన్నా అన్న ప్రసాదాలను వితరణ చేయడం గొప్ప అని అన్నారు. అన్న ప్రసాదాలను తన చేతుల మీదుగా ప్రారంభించడం జన్మ ధన్యమైనదని అన్నారు. చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్యులందరూ కలసి ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, నాంపల్లి శ్రీనివాస్, తడకమళ్ళ శ్రీనివాస్, రామిశెట్టి ప్రభాకర్, దాచేపల్లి శ్రీనివాస్, రామిశెట్టి ప్రభాకర్, దాచేపల్లి రాజు, దాచేపల్లి విజయ్, ఊర కృష్ణమూర్తి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, నీలా రమేష్, చెరుకు అశోక్, తాడిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకటయ్య, కటకం ప్రశాంత్, వెంకన్న, రవి జ్యువెలరీ సముద్రాల సత్యనారాయణ, చంద్రయ్య, వెంకటేష్, సీతారాములు, శీను, అశోక్, భాస్కర్, విజయ్, సత్యనారాయణ, రాంబాబు, దాచేపల్లి రావు, డే పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి





**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )జూన్ -25:** మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, డయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని, ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిర్ధారణ పరీక్షలు జరపాలని, పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరు ను పరిశీలించి, ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది, ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు. పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంప్రసాద్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# శవాల పైన రాజకీయాలు చేయడం మానుకోవాలి!

**గొల్లపెల్లి మండలం బి బి రాజుపల్లి మాజీ సర్పంచ్ గారికి నివాళులు...**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం గొల్లపల్లి మండలం బిబి రాజు పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య గారు అతని యొక్క మామిడి తోటలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దాసరి శంకరయ్య గారు ఆత్మహత్య చేసుకుని చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకొని చెయుతనియ్యాల్సిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం సరయిన పద్ధతి కాదు. బిబి రాజు పల్లి మాజి సర్పంచ్ గారు అతను గడిచిన 10 సంవత్సరాలలో సర్పంచ్ గా కొనసాగలేదు అంతకంటే ముందుగానే అంటే పది సంవత్సరాల కంటే ముందు అతను తన యొక్క గ్రామానికి సర్పంచిగా సేవలు చేయడం జరిగింది. అదేవిధంగా అతనికి ఏదైతే గ్రామానికి సంబంధించిన పనులు చేశాడో ఆ పనులు కాంగ్రెస్ పార్టీ 2023 వ సంవత్సరంలో అధికారంలో రావడానికి అంటే ముందే అతనికి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ 2023 అసెంబ్లీ ఎలక్షన్ ని దృష్టిలో ఉంచుకొని ఫేక్ ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ లోటు చేసి చిన్న బిన్నం చెంసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే నైతిక హక్కు లేదు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో 25 మంది సర్పంచులు ఆత్మ హత్య చేసుకోవడం జరిగింది, అప్పుడు నిన్న మీడియా సమావేశం నిర్వహించిన మాజీ సర్పంచులు ఎక్కడ ఉన్నారు...? గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు సంబంధించి మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ 2023వ ఎలక్షన్స్ ని



దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి మరియు గ్రామాలలో ఉన్నటువంటి సంఘ భవనాలకు చాలా ఫేక్ ప్రొసిటింగ్స్ ఇవ్వడం జరిగింది. బిబి రాజ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గారు గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేసినప్పుడు గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎందుకు బిల్లులు చెల్లి లేకపోయింది? గత ప్రభుత్వం యొక్క తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరియు కాంగ్రెస్ పార్టీని బదునం చేస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇట్టి మీడియా సమావేశం ద్వారా వారిని హెచ్చరించడం జరుగుతుంది ఇటువంటి అసత్య ప్రచారాలు మానుకొని ప్రజలకు ఏమైనా ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని వారికి సూచించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ సరసాని తిరుపతి రెడ్డి పురంశెట్టి వెంకటేశం మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ నాయకులు రాపల్లి గంగన్న, కొండ వెంకటేష్ గౌడ్ కాషా గంగాధర్ నారాయణ చెవులమద్ది గంగాధర్ గడప రవి తడగొండ విజయ్ శివరాజం రాజు రాజేందర్ రామ్మోహన్ రెడ్డి సిరికొండ తిరుపతి కందుకూరు శ్రీనివాస్ అంజి పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ నల్ల విక్రమ్ రెడ్డి బెక్కిం గంగారం ఎండి వరద మహేష్ బాబు జలంధర్ మరియు పాల్గొన్నారు.



## సర్పంచ్ బిల్లులు చెల్లించాలని మానవ హక్కుల కమిషనర్ కు వినతి

**సర్పంచుల సంఘం జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్**

**హైదరాబాద్, జూన్ 25(క్రైమ్ మిర్రర్):** సర్పంచ్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచ్ ల సంఘం రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య అన్నారు. హైదరాబాద్ నాంపల్లి లో మానవ హక్కుల కమిషనర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు చేసే గ్రామాల అభివృద్ధి చేస్తే పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. 18 నెలల నుండి ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వాపోయారు. అప్పుల బాధతో రోజుకో సర్పంచ్ మరణిస్తున్న కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనపడుతలేదని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, సుల్లేరు సర్పంచ్ బీరప్ప, కుమార్ పల్లి సర్పంచ్ కొర్వ గంగాధర్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కలిగించిన ఎస్సై చిర్ర సతీష్...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గఆదేశాల మేరకు గొల్లపల్లి మండలం మోడల్ స్కూల్ నందు మాదకద్రవ్యాల వాడకం నిషేధ వారోత్సవాలు భాగంగా ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మోడల్ స్కూల్, జెడ్ పి హెచ్ ఎస్ మల్లన్న పేట మరియు జెడ్ పి హెచ్ ఎస్ చిల్వకోడూర్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలుగు దృశ్రప్రభావాల గురించి డ్రాయింగ్ మరియు స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్ఐ , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి,జెడ్ పి హెచ్ ఎస్ చిల్వకోడూర్ హెడ్మాస్టర్ లక్ష్మీబాయి,జెడ్ పి హెచ్ ఎస్ మల్లన్న పేట హెడ్మాస్టర్ జమున దేవి , పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వేణు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ద

## ఇంటి తాళం పగలగొట్టి చోరీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో బుధవారం నాడు దొంగతనానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పామనగుళ్ళ సత్తయ్య తన భార్యతో కలిసి నివసిస్తున్నారు. ఈ నెల 23న అదే ఊర్లో ఉండే తన కూతురు ఇంటికి భార్యతో కలిసి వెళ్లారు బుధవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చే చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లోని బీరువాలో భద్రపరిచిన రైతు భరోసా డబ్బులు 47 వేల రూపాయలు దొంగలు అపహరించుకొని పోయారు.

# గొల్లపల్లి మండలం బీజేపీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన మండల అధ్యక్షులు చెవుల మద్ది శేఖర్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలం బీజేపీ నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షులు చెవుల మద్ది శేఖర్ ప్రకటించారు మండల ఉపాధ్యక్షులుగా బోనాల లక్ష్మీకాంతం గోలి రమేష్ కోట తిరుపతి కస్తూరి స్వామి కట్ల క్రాంతి మండల ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల వెంకటేష్ దోష ప్రశాంత్ ముత్యాల స్వామి మండల కార్యదర్శిగా సాయిని రాజకుమార్ సంకటి గంగరాజ్యం సిద్దుల రాజేశం తోగిటి శ్రావణ్ వాసం వినయ్, కొత్తూరు సురేష్ చింతకుంట నాగరాజ్ మండల కోశాధికారిగా భీమ జలపతి మండల కార్యవర్గ సభ్యులుగా ముసలి కొమురయ్య ఇబ్రాజపల్లి మద్దులపురం సతీష్ రాపల్లి పుట్ట చంద్రయ్య వెంగళపూర్ అలిశెట్టి మహేష్ దట్నూర్ దాసరి తిరుపతి భీమ్రాజు పల్లి బలిజపల్లి రాజు లక్ష్మీపూర్ దుంపేటి లింగమూర్తి ఆత్మకూర్ గడ్డి పోశయ్య చిరువకూడు లక్కాకుల స్వామి అప్పాపూర్ భూసర్జియాబి వెంగలాపూర్ రంగు మహేందర్ గుంజపడుగు బాలసాగర్ అగ్గిమల్ల బైన శ్యామ్ తిరుమలాపూర్ బుర్ర పరశురాం శంకర్రావుపేట్ గండికోట దేవేందర్ తిరుమలాపూర్ ఫ్రేమ్ శివాజీ మల్లన్నపేట్ గురవేణి తిరుపతి మల్లన్నపేట్ గొల్లపల్లి వీర్ల



రాయమల్లు గోవిందపల్లి పట్టణ అధ్యక్షులు సంఘం కళ్యాణ్ యువమోర్చా మండల అధ్యక్షులు మారం గణేష్ దళిత మోర్చా మండల అధ్యక్షులు గుంటుకుల జగదీష్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వనపర్తి రాజేందర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజన్న మహిళ మో ర్చ అధ్యక్షులు సాల్లురి శిరీష ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు మానుపాటి రమేష్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జావిద్ మండల ఐటీ సెల్ కన్వీనర్ ఏదులపురం సాయికుమార్ లను నియమించారు మండల అధ్యక్షులు చెలమధ్య శేఖర్ మాట్లాడుతూ ఇట్టి నియామకం ఈ రోజు నుండి తక్షణమే అమల్లోకి వస్తాయి అన్నారు నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని ఇచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు అసెంబ్లీ ఇన్చార్జి అంజన్న అసెంబ్లీ కన్వీనర్ రాంబాబు మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటలు నిర్వహించాలి.

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరుగురాల భూమేశ్వర్....**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పెగడపల్లి మండల కేంద్రంలోని సిపిఐ 9వ మండల మహాసభ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇరుగురాల భూమేశ్వర్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు సమరశీల పోరాటాలు ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన పేదలకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. రాజు యువ వికాసం పథకంలో పారదర్శకతను పాటించాలని. గత ప్రభుత్వాల విధానాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పటిష్టంగా చొరవ తీసుకోవాలన్నారు. ఒక శతాబ్దం పూర్తి చేసుకున్న పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది అన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు చేయాలన్నారు. సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎత్తుపల్లాలను చూసిందని. సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల కోసం



పోరాడుతుంది అన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాట త్యాగాల గుర్తులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాచర్ల సురేష్, గుడ్ల శ్రీనివాస్, బొమ్మన శంకర్, బొమ్మన బాబు, దీకొండ రవికుమార్, శ్రీగిరి రాజకుమార్, ఆత్మకూరి రాజేశం, సిపల్లి బాబు, బత్తుల రామకృష్ణ, కోలాపురి హనుమంతు, మల్యాల అంజయ్య, మల్లారపు భూమయ్య, మల్యాల ఎర్రయ్య, నాగవత్ గంగానాయక్, లింగంపల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు

**పెగడపల్లి మండల సిపిఐ నూతన కమిటీ ఎన్నిక...**

కార్యదర్శిగా శనిగారం ప్రవీణ్.సహాయ కార్యదర్శిగా. రాచర్ల సురేష్,గుడ్ల శ్రీనివాస్ ను కోశాధికారిగా దీకొండ రవికుమార్ ను ఎన్నుకున్నారు. కార్యవర్గం,5 గురు. కౌన్సిల్ మెంబర్స్ 16 మంది ఎన్నికయ్యారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు అందించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.. మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. అధికార పార్టీ నాయకుల జోక్యంతో అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందట్లేవని మండిపడ్డారు.. సీపీఐ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్,మండల కమిటీ సభ్యులు మిరియాల భరత్,యాసరాని శ్రీను,,వేముల లింగస్వామి, పాల్గొన్నారు...

